# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతం

**కరీంనగర్ టౌన్, మే 5 ( జనం సాక్షి ):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానం,వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం, వానాకాలం సాగుకు ముందుగానే సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యంగా సాగింది. ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు జిల్లాలోని వివిధ గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నది. వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త ఇ. రజనీకాంత్ మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. అలాగే పంట వ్యర్థాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. తదుపరి శాస్త్రవేత్త డా. ఇ. ఉమారాణి రైతులకు మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాల సాగు, అవసరానికి మించిన రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, పంట మార్పిడి ప్రాధాన్యత, సేంద్రియ వ్యవసాయం మరియు పర్యావరణ పరిరక్షణపై వివరంగా అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ సత్యం మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్),



పందిరి పద్ధతులపై రైతులకు వివరించారు. ఇఫ్కో ప్రతినిధి సాయికుమార్ నానో ఎరువుల వినియోగంపై రైతులకు సూచనలు అందించారు. అభ్యుదయ రైతు చంద్రారెడ్డి ప్రస్తుత కాలంలో పంట మార్పిడి అవసరాన్ని ప్రాముఖ్యతతో వివరించి, ఇతర రైతులను ఆచరణలో పెట్టాలని కోరారు. గ్రామ సర్పంచ్ సీనమ్మ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి స్వర్ణలతతో పాటు సుమారు 61 మంది అభ్యుదయ రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతుల ముంగిటికి శాస్త్రవేత్తలను తీసుకెళ్లి ప్రత్యక్షంగా మార్గదర్శకత్వం అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో నూతన మార్పులకు దోహదం అవుతుందని అధికారులు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన అంబేద్కర్ సంఘాల నాయకులు



**ముస్తాబాద్ మే 5( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని గత కొన్ని సంవత్సరాల నుండి అంబేద్కర్ భవనం మధ్యలో నిధులు లేక ఆగిపోయింది. ముస్తాబాద్ మండల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు కొమ్మేట రాజన్న, చుంచు మల్లన్న, పెద్దిగారి శ్రీనివాస్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారి కి వినతిపత్రం ద్వారా సమస్యను వివరించడం జరిగింది. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు

## మృతుల కుటుంబాలను పరామర్శ



**మల్యాల మే 6 (జనం సాక్షి)** మల్యాల మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన పొన్నం నాగరాజు గౌడ్,కుంట లచ్చవ్వ, మనాల గ్రామం లోని,మాజీ ఉప సర్పంచ్ ఎడిపెల్లి రాజన్న తల్లి బుచ్చవ్వల కుటుంబ సభ్యులను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ మంగళవారం వారి యట్నక్క కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సతాపం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు జనగాం శ్రీనివాస్,అయిలేని సాగర్, రావు,బద్ధం తిరుపతిరెడ్డి,గడ్డం రాజేశం,దొంతర వేణి శేఖర్,తాటిపాముల రాజేందర్,మిట్టపల్లి దశరథం, కాలి కంటి స్వామిగౌడ్,గుడిసె రవి,అరుణ్,ఎండి సలీం చందు,కోటే రమేష్ పాల్గొన్నారు.

### రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం

# బాన్సువాడలో సంబరాలు



**బాన్సువాడ మే 4 ( జనం సాక్షి )** దేశవ్యాప్తంగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణాల గంగారెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పాలనకు ముగింపు పలుకుతూ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. దేశ అభివృద్ధి, జాతీయవాదం, సనాతన ధర్మ రక్షణ అంశాలపైనే ప్రజలు తీర్పు ఇస్తున్నారని అన్నారు. అలాగే అస్సాం, పుదుచ్చేరిలో మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టడం పార్టీకి పెద్ద విజయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరవేయాలని లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## కామ్రేడ్ కారల్ మార్క్ 208వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్ మే 5 ( జనం సాక్షి)** సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ కారల్ మార్క్స్ 208వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, వి.ఎస్. బోస్ పాల్గొని మార్క్స్ ఆలోచనలు సమాజ మార్పుకు ఎంతగానో దోహదం చేశాయని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాలు కార్మికులు, రైతులు, పేదల హక్కుల సాధనకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. అలాగే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూసఫ్, వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మార్క్స్ సిద్ధాంతాల ప్రాముఖ్యత మరింత పెరిగిందని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన దారి నేటికీ ప్రాసంగికమేనని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సిపిఐ, ఎ ఐ టి యు సి రాష్ట్ర నాయకులు అందె స్వామి, పొనగంటి కేదారి, నరసింహ, వెంకటేష్, ప్రవీణ్, కరుణ, మణికంఠ రెడ్డి, బోయిని అశోక్, టేకు మల్ల సమ్మయ్య, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మార్క్స్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని, సామాజిక అసమానతల నిర్మూలనకు సంఘటిత పోరాటమే మార్గమని పిలుపునిచ్చారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర ఖండన

**కరీంనగర్ టౌన్ మే 5 ( జనం సాక్షి )** బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా సమితి తరఫున బండి సంజయ్ కుమార్ చేసిన అవమానకర, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు తెలిపారు. ప్రజాస్వామ్య రాజకీయాల్లో విమర్శలు విధానాలపై, ప్రజా సమస్యలపై ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం అనైతికమని ఆయన పేర్కొన్నారు. కేటీఆర్ గారు కేసీఆర్ గారి కుమారుడని నిరూపించుకోవాలని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని అన్నారు. హైదరాబాద్‌లో భూకబ్జా వ్యవహారాలపై కేటీఆర్ గారు చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వలేకపోవడం, అలాగే రేవంత్ రెడ్డి గారితో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలపై స్పందించలేకపోవడం వల్లే బండి సంజయ్ వ్యక్తిగత విమర్శలకు దిగారని విమర్శించారు. ఇది ఆయన అసహనం, బలహీనతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై గతంలో ఎన్నో ఆరోపణలు చేసినప్పటికీ, కేటీఆర్ గారు ఎప్పుడూ ధైర్యంగా సమాధానాలు ఇచ్చారని గుర్తు చేశారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పలేకపోయిన బండి సంజయ్ వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని అన్నారు. హిందూ ధర్మం, శ్రీ రాముడు, హనుమంతుడు పేర్లు ఎత్తుకునే నాయకుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ వంటి సంస్థల్లో ఇదే శిక్షణ ఇస్తారా అనే ప్రశ్నను కూడా లేవనెత్తారు. మేము నిజమైన హిందువులమని, మా సంస్కృతి గౌరవం, నియంత్రణ, నైతిక విలువలను నేర్పుతుందని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా, కరీంనగర్ మాజీ



ఎంపీగా బండి సంజయ్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాలను చూపిస్తూ తెలంగాణలో కూడా అదే ఫలితం వస్తుందని చెప్పడం వాస్తవానికి దూరమని అన్నారు. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక రాజకీయ పరిస్థితులు ఉంటాయని గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించడంలో విఫలమైందని, ప్రజా సమస్యలపై పోరాటం, స్పష్టమైన దిశ, బలమైన నాయకత్వం ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కొత్త ప్రాజెక్టులు తీసుకురావడంలో విఫలమయ్యారని, యూరియా కొరత, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదల వంటి సమస్యలపై స్పందించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బలమైన ప్రతిపక్షంగా నిలబడాల్సిన బీజేపీ నాయకత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలపై పోరాడే నిబద్ధత కనిపించడం లేదని తెలిపారు. చివరగా, కేటీఆర్ గారిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బండి సంజయ్‌ను బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా సమితి డిమాండ్ చేసింది.

## బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ విజయం చరిత్రాత్మకం

- తెలంగాణలోనూ త్వరలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయం
- మే 10న ప్రధాని మోదీ పర్యటనను జయప్రదం చేయాలి
- బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి కుమార్



**హుజురాబాద్, మే 5 (జనం సాక్షి ) :** పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఓ చరిత్రాత్మకమని బీజేపీ సీనియర్ నాయకులు, కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ అన్నారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో బీజేపీ విజయం సాధించడం పట్ల కాశెట్టి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాశెట్టి కుమార్ మాట్లాడుతూ... అస్సాంలో మూడోసారి బీజేపీ కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందిస్తున్నందు వల్లనే అస్సాంలో మళ్లీ బీజేపీ విజయం సాధించిదని అన్నారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంపై, మోదీ గ్యారంటీలపై ప్రజల్లో నమ్మకం ఏమాత్రం చెక్కుచెదరలేదనడానికి ఈ విజయాలే నిదర్శనమన్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూస్తే తెలంగాణలో తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాబోతుందని స్పష్టమవుతోందని కాశెట్టి కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటు వేసి బీజేపీని గెలిపించిన పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా మే 10న తెలంగాణకు ప్రధాని మోదీ రాబోతున్నారని, సుమారు రూ. 8వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారని అన్నారు. మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి మోదీ తెలంగాణ పర్యటనను జయప్రదం చేయాలని కాశెట్టి కుమార్ కోరారు.

# "అంజన్న ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు"

## భక్తులకు అసౌకర్యం కలగవద్దు.. అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశం

తాగునీటికి ఇబ్బంది కలవకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పాదయాత్ర చేస్తూ వచ్చే భక్తులకు మరియు కోనేరు పరిసర ప్రాంతాల్లో ఆలయం లోపల పరిశుభ్రత,షేడ్ నెట్లు,చలవ పందిర్లు,త్రాగునీరు, మరుగుదొడ్లు మరియు ఇతర కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ప్రథమ చికిత్స కిట్స్ అవసరం ఉన్నచోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.రాత్రి వేళల్లో భక్తులు నిద్ర చేయుటకు అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు.ఆలయ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు.

**కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ**

ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.జయంతి ఉత్సవ రోజుల్లో నిరంతరంగా 24 గంటల విద్యుత్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.హెల్ప్ సెంటర్,ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు,ప్రత్యేక స్థలాల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక టెంట్ ల ఏర్పాటు,మెట్ల దారి మార్గంలో లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.దీక్ష విరమణ,ప్రసాదాల కౌంటర్ ల వద్ద క్యూ లైన్ల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా కొండ పైన వైద్య సిబ్బందిని నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని,వడదెబ్బ నివారణకు గాను ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతూ,108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించామని తెలిపారు.పోలీస్ శాఖ దేవాలయం పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు.భక్తులకు తాగునీరు (చలి వేంద్రాలు), మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోనేరు యందు ఎప్పటికప్పుడు నీరు నింపుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.



దేవస్థానం పరిధిలో మరియు గుట్ట కింద గల వీధులలో పారిశుధ్య సిబ్బందిని అవసరం మేరకు కేటాయించి నిరంతరం శానిటేషన్ చేయాలని తెలిపారు.

ఆయా విధులు కేటాయించిన అధికారులకు వసతులు కల్పించిన చోటే బస చేసి అప్పగించిన విధులను భాధ్యతగా నిర్వర్తించి జయంతి ఉత్సవాలు ఘనంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు,ఆలయ ఏవో అంజనా రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు,ఎమ్మార్వోలు స్వాతి, ఎంపిడివోలు ఆమని,సీఐ నీలం రవి సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సర్వీస్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**

ఎన్టీపీసీ పరిధిలో సర్వీస్ రోడ్డును రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం పరిశీలించారు. సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే రోడ్డుకు మధ్యలో, ప్రయాణికులకు, వాహనదారులకు ప్రమాదకరంగా ఉన్న కరెంటు పోల్స్‌ను వెంటనే రోడ్డుకు ప్రక్కకు మార్చాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, రహదారి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నమని తెలిపారు.ఎంఎల్ఎ వెంట పలువురు కార్పొరేటర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు

**- వేడిగాలుల నేపథ్యంలో కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలి**

**- ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :** ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకేపీ ,మంథనిలోని గంగపురి ఐకెపి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా కేంద్రానికి వచ్చిన పంట పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తేమ ఉన్న పంటను వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రవాణా వాహనాలు, హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏ డి ఏ అంజని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**- జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**

**పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :**



పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని,ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ ,3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎం.బి.బి.ఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం,సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని,ఇతర వివరాలకు 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సేంద్రియ పద్ధతులతో ఆరోగ్యకరమైన ఆహారం లాభదాయకం

**ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్లు మాధవి, ప్రీతిక**



**ఎల్లారెడ్డిపేట, మే 05, (జనంసాక్షి) :**

రైతులు పంటలను సాగు చేసేటప్పుడు సేంద్రియ పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొపెసర్లు డాక్టర్ పి మాధవి, డాక్టర్ కే ప్రీతిక రెడ్డి మంగళవారం రైతులకు సూచించారు. దుమాల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో డాక్టర్ పి. మాధవి మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి రైతు చేసుకోవాలని కోరారు. రసాయన ఎరువులను తగ్గించడం వలన చీడ పీడల బెడద కూడా తగ్గుతూ నేల సాగు పెరిగి భౌతిక లక్షణాలు మెరుగుపడుతుందన్నారు. రైతులు వరి పంటలలో సన్న రకాలను సాగు చేయవచ్చని చెప్పారు. ఆర్ఎస్ఆర్ 15048 కెఎన్ఎమ్, 1638 హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్ వంటి రకాలను సాగు చేయవచ్చు అని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయం పొందవచ్చన్నారు. డాక్టర్ కె. ప్రీతిక రెడ్డి మాట్లాడుతూ జీరో టిల్లజ్ పద్ధతిలో వరి మాగానులో మొక్కజోన్న, పెసర, మినుము పంటలను సాగు చేస్తూ సాగు భారం తగ్గి మంచి ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముకుంద కుమార్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పి శ్రీధర్, వి. జాని, సర్పంచ్ సోమారపు శరవిందు, ఉప సర్పంచ్ జి. విశాల్, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**సుల్తానాబాద్,మే 05(జనంసాక్షి) :**

పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచెర్రి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు .పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేందరప్రసాద్, సీనియర్ నాయకులు కందునూరి కుమార్,మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్,బెజ్జంకి దిలీప్,కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,ఎర్రం సంతోష్ రెడ్డి,మాటూరి వెంకటస్వామి,మెందే శంకరయ్య,ఎలవేన తిరుపతి, గుడ్ల వెంకటేష్,ఆగండ్ల గట్టయ్య, గజాబేంకార్ పవన్,



బుసరపు సంపత్, శేఖర్ మాస్టర్,వలస సాయి కుమార్, ఎగుర్ల రాజయ్య,మహేష్ పటేల్, సోడా శ్రీనివాస్,సలిగంటి కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులుగా నలుగురు నియామకం




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి)** వేములవాడ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన పాలకవర్గం సమావేశం కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలో నాలుగు కో ఆప్షన్ సభ్యుల స్థానాలు ఎంపిక కొరకు పార్టీకి క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులకు,పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత కల్పిస్తూ నలుగురిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.వారిలో కో-ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్,ఫీర్ మహమ్మద్,దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను కో-ఆప్షన్ సభ్యులుగా ఎంపిక చేశమన్నారు.ఎంపికైన కో ఆప్షన్ సభ్యులకు మున్సిపల్ పాలకవర్గము సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, ఇన్చార్జి కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కపిల్ విద్యా వారధి అర్హత పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**కరీంనగర్ టౌన్ , మే 5 ( జనం సాక్షి )** ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులు కొనసాగించలేని ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు కపిల్ విద్యా వారధి సంక్షేమ ట్రస్ట్ ముందుకొచ్చింది. ఈ పథకం కింద ఎంపిక కోసం మే 20న కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్, గాయత్రీ నగర్‌లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. పదో తరగతి సిలబస్ ఆధారంగా గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, ఇంగ్లీష్ అంశాలపై పరీక్ష ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో చదివి, పదో తరగతిలో కనీసం 520 మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులు.తల్లిదండ్రులు లేని వారు, సింగిల్ పేరెంట్ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కరీంనగర్ సహా పలు జిల్లాల విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రయాణ ఖర్చులు కూడా అందజేయనున్నారు. ఆసక్తి గల విద్యార్థులు మే 15లోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:అప్పిడి రాజిరెడ్డి -- 98485 26865గీకురు శ్రీనివాస్ -- 99854 82292
గత ఏడాది ఎంపికైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికురాలు పై పాట పాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికరాలుపై సోషల్ మీడియాలో అనుచితంగా పాట పాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు గుమ్మడి కుమారస్వామి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కవ్వంపెల్లి సతీష్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి మహిళ కార్మికురాలును ఉద్దేశిస్తూ అనుచితంగా, తప్పుడు పదజాలంతో పాట రాసి పాట పాడిన వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాట గతంలో జరిగిన సింగరేణి మహిళా దళిత కార్మికురాలును ఉద్దేశిస్తూ ఉందని.. మహిళా లోకాన్ని అవమానపరుస్తూ పాట పాడిన వారిపై చర్యలు తీసుకోవాలని, గతంలో ఏఐటీయూసీ నాయకులు దళిత మహిళను అన్యాయంగా ఇబ్బందులకు గురి చేశారని వారన్నారు.ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, ఎర్రజెండా నాయకులు బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, ఒక దళిత మహిళపై అనుచితంగా పాటలు రాసే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు.ఈ పాట వెనుక ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించకుండా వారిని సస్పెండ్ చేస్తూ చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు గుమ్మడి కుమారస్వామి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్ డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దావు రమేష్, పర్శ విజయ్, శానిటేషన్ కమిటీ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

### నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000చొప్పున చెక్కులను అందజేసిన ఉపసర్పంచ్ చింతపూల అనిల్ కుమార్







**చిగురుమామిడి మే05(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ చింతపూల నరేందర్,మండల విద్యాధికారి జయప్రద తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలనే పట్టుదలతో,పేద విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో 5వందలకు పైగా మార్కులు సాధించిన ఒక్కో విద్యార్థికి 5000రూపాయలు నగదు ప్రోత్సాకాన్ని మంగళవారం అందజేసినట్లు ఇందుర్తి ఉపసర్పంచ్ చింతపుల అనిల్ కుమార్ తెలిపారు.ఈ మేరకు ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ చింతపుల నరేందర్,ఎంఈఓ జయప్రద,గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన షేక్ మెహబీ 543,ఎండి అఫ్రసుల్తాన 521,గట్టు సాయి వర్షిత 506,అప్పాల అనుష 500మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ￼5000చొప్పున 20వేల రూపాయలు ఉపసర్పంచ్ చింతపూల అనిల్ తన సొంతంగా అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని సర్పంచ్ నరేందర్ పటేల్ కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి,పూర్వ విద్యార్థులు అందె సురేష్,గట్టు ఎల్లయ్య,వార్డు సభ్యులు నడిగోట్టు కిరణ్,ఎస్కే ఉమర్, అందె తిరుపతి,గట్టు లక్ష్మి,అందె పూజ,బింగి విజయ,స్కూల్ మాజీ చైర్మన్ బింగి స్వామి ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## అస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి




**కరీంనగర్ బ్యూరో, మే 05 (జనంసాక్షి) :** అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ... దగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే ఆస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు. అస్తమా వచ్చిన వారు జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదని, అస్తమాను త్వరగా గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని తెలిపారు. అస్తమాకు ఇన్‌హేలర్తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా మంచి ఫలితాలు ఉంటాయని, ఇన్‌హేలర్ పై ఉండే అపోహలు నమ్మవద్దని చెప్పారు. అస్తమాను తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్ల కంటే ఇన్‌హేలర్‌ను వాడడం మంచిదన్నారు. అస్తమా మందులు జీవితాంతం వాడాల్సిన పనిలేదని, ఆ వ్యాధి పై భయం వీడాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ము, చల్లగాలికి దూరంగా ఉండడం, పడని వస్తువులు తినకుండా ఉండడంతో ఆస్తమాను దరిచేరకుండా చేయవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సినేషన్తో ఆస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు

### బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్



**రుద్రంగి మే 5 (జనం సాక్షి)** హిందూ సమ్మేళనం రోజు రుద్రంగి గ్రామంలో అలంకరించిన హిందూ జెండాలను,కాషాయ తోరణాలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించడంతో వివాదం నెలకొంది.గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు కార్యదర్శి ఆదేశాల మేరకే తొలగిస్తున్నామని సిబ్బంది చెప్పడంతో హిందువులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ గ్రామ కార్యదర్శి కి ఫోన్ చేయగా చెత్త తో పాటు చెత్త జెండాలను తొలగించామని కార్యదర్శి వర్ణించడం బాధాకరమని అన్నారు.పార్టీ జెండాలను ఫ్లెక్సీలను తొలగించిన పట్టించుకునే వాళ్ళము కాదని కానీ హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విదంగా హిందువుల జెండాను తొలగించి చెత్త ట్రాక్టర్ లో పడేయడం బాధాకరమని అన్నారు.ఇలా జరగడం 3 సార్లు జరిగిందని, అధికార పార్టీ గ్రామ సర్పంచ్ గతంలో కూడా ఇలా తొలగించడం జరిగిందని, హిందువుల పట్ల విద్వేషం చూపిస్తున్నాడని, ఇది మంచి పరిణామం కాదని,గ్రామంలో ఎక్కడిక్కడే చెత్త చెదారం పేరుకుపోయిందని దాని గురించి చర్యలు తీసుకోకుండా హిందువుల జెండాలను తోరణాలను తొలగించడం ఏంటని నిలదీశారు.ఎవరు చెపితే తోరణాలు తీసేసారో వాళ్ల పేర్లు చెప్పాలని కార్యదర్శి ని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ బిఆరెస్ పార్టీ ఫ్లెక్సీలు రెండు మూడు నెలలు ఉన్న తొలగించరు కానీ హిందువుల జెండాలను ఎలా తొలగిస్తారని అధికారులను ప్రశ్నించారు.కార్యదర్శి మీద చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరాసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమం లో హిందూ సంఘాల నాయకులు పడాల గణేష్, బోయిని రాజు, పెద్ది శ్రవణ్, గడ్డం రవీందర్,దేశవేణి ధర్మందర్, మంచే సత్యానందం, మ్యాకల శ్రీకర్, పడాల భరత్,గడ్డం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి గెలుపుతో న్యాయవాదుల సంబరాలు

సుల్తానాబాద్,మే 05(జనంసాక్షి) :
మూడు రాష్ట్రాలలో బిజెపి విజయం సాధించడంతో సోమవారం న్యాయవాదులు సంబరాలు నిర్వహించారు.స్వీట్లు పంపిణీ చేసి,టపాసులు పేల్చారు.ఈ కార్యక్రమంలో మేకల తిరుపతిరెడ్డి,భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు,గుడ్ల వెంకటేష్,బొబ్బిలి శ్యాం,పడాల అంజయ్య,ఆసరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే బి.సి.వెల్ఫేర్ గురుకులాల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం: జిల్లా కో-ఆర్డినేటర్ మణి దీప్తి

పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :
మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (ఎం జె పి టీబీసి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ మని దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదు. విద్యార్థులు పదో తరగతిలో సాధించిన మార్కుల (జి పి ఎ) ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని, బాలురకు సుల్తానాబాద్, కాటారం, రామగుండం మొత్తం 240 సీట్లు, బాలికలకు పెద్దపల్లి,రామగుండం, సుల్తానాబాద్, గుంజపడుగు మొత్తం 320 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు మే12 లో దరఖాస్తు చేసుకోవాలి.అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా కింది ఇచ్చిన వెబ్‌సైట్లలో సమర్పించవచ్చు.ఎచ్ టి టి పి ఎస్://ఎం జె పి టీబీసి వి తెలంగాణ గౌఇన్.ఎచ్ టి టి పి ఎస్ ఎం జె పి టిబి సి:/అడ్మిషన్ ఓ ఆర్ జి/ఐఎంపిటిబిఐ ఎడిఎంఐఎస్ఎస్ ఐఓఎన్ ఎస్.ఓఆర్‌జి/ఎంజేపి- ఇంటర్ ఇప్పటికే బి.సి. గురుకుల పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు విడిగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వారి దరఖాస్తులు నేరుగా సంబంధిత పాఠశాలల నుండే పంపించబడతాయని, జిల్లాలోని అర్హులైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ మని దీప్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి

### మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు

**సుల్తానాబాద్,మే 05(జనం సాక్షి):**
రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించి లాభాలు గడించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు సూచించారు.మంగళవారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో రైతు వారముకార్యక్రమం లో భాగంగా మండలంలోని సుద్దాలరైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు,వ్యవసాయ శాస్త్రవేత్తల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు పాల్గొని రైతులతో మాట్లాడుతూ వ్యవసాయం లో లాభసాటినిచ్చే ఆయిల్ పామ్, కూరగాయల పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్ల శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ, భూసారం, భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వివిధ పంటలలో సిఫారసు చేసిన ఎరువుల పై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ, భూసార పరిరక్షణ అందరి బాధ్యతని తెలిపారు. భూసార పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ సర్పంచ్ ఒజ్జ సంపత్ యాదవ్, ఏ ఈ ఓ లు ప్రశాంత్, రాజు, హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ , మార్కెట్ కమిటీ సెక్రెటరీ, కరెంట్ ఏ,ఈ,కిషోర్ రైతులు పాల్గొన్నారు.




# రైతులు పంట మార్పిడి, లాభదాయక పంటలపై దృష్టి సారించాలి

- ఆయిల్ పామ్ సాగును విస్తరించాలి
- ప్రజా ప్రభుత్వంలో రైతులకు భారీ సబ్సిడీలు
- వరి సాగే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు కూడా పండించాలి
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు




**ఎలిగేడు,మే 05(జనంసాక్షి) :**
రైతులు వరి సాగే కాకుండా ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు సూచించారు.మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తన చిన్ననాటి రోజుల్లో ఎలిగేడు మండలంలో కాలువ నీరు అందుబాటులో లేకపోయేదని గుర్తుచేశారు.అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నాయకత్వంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి కాలువల ద్వారా రైతులకు నీరు అందించబడిందన్నారు. మొదటి దశలో అప్పటి కరీంనగర్ జిల్లాలో 5.4 లక్షల ఎకరాలకు నీరు అందించగా, అందులో 1.4 లక్షల ఎకరాలు పెద్దపల్లిలోనే ఉన్నాయని తెలిపారు.2014 తర్వాత అప్పటి ప్రభుత్వం శ్రీరాంసాగర్ కాలువలను నిర్లక్ష్యం చేసి ఇతర ప్రాజెక్టులపై దృష్టి సారించడం వల్ల ఈ ప్రాంత రైతులకు నష్టం జరిగిందని విమర్శించారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. వచ్చే ఏడాది ఎలిగేడు మండలంలో కనీసం వెయ్యి ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సందర్భంగా రైతులకు ఆయిల్ ఫామ్ రైతులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,తహసిల్దార్ యాకన్న పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ సింగిల్ విండో చైర్మన్ గా ఎడవెల్లి కొండాల్ రెడ్డి బాధ్యతలు



**హుజురాబాద్, మే 5 (జనంసాక్షి ) :** హుజురాబాద్ సింగిల్ విండో సహకార బ్యాంకు చైర్మన్ గా ఎడవల్లి కొండాల్ రెడ్డి తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత పాలకవర్గమే తిరిగి బాధ్యతలు చేపట్టాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొండాల్ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టగా, వైస్ చైర్మన్ గా ముద్రబోయిన శంకర్ పదవీ స్వీకారం చేశారు. పాలకవర్గ సభ్యులుగా కోడూరు ప్రభాకర్ రెడ్డి, దండ భాస్కర్ రెడ్డి, జి. శ్రీనివాస్, వై. సుజాత, బి. అనసూయ, పి. ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, రవీందర్, లింగారావు, లోకిని సాయిలు, ఎం. లక్ష్మారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తిరిగి బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ తో పాటు పాలకవర్గాన్ని సింగిల్ విండో సీఈవో గోస్కుల వివేకానంద, మహేందర్ రెడ్డి, విజయ తదితర సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా గొలుసు కాంటాలతో ధాన్యం తూకం..

### రాత్రి సమయంలో తూకం వేయడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన..

### ఎలక్ట్రానిక్ యంత్రాలు వాడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..



**చిగురుమామిడి మే05 (జనంసాక్షి)** ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసేందుకు ఎలక్ట్రానిక్ కాంటా మిషిన్లు మాత్రమే వాడాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా గొలుసుకాంటాలతో తూకం వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండలంలోని రేకొండ గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు వర్షం భయంతో ఉన్న విషయాన్ని ఆసరగా తీసుకొని అక్కడి సెంటర్ ఇంచార్జ్ గొలుసుకాంటలతో తూకం వేయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు సెంటర్ నిర్వాకులు ఇలా గొలుసు కాంటలతో,రాత్రి సమయంలో సైతం ధాన్యాన్ని తూకం వేస్తున్నారని,హమాలీ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే బాద్యులు ఎవరని వారు ప్రశ్నిస్తున్నారు.గొలుసు కాంటాలతో తూకంలో పెద్ద ఎత్తున తేడాలు రావడంతో పాటు,రాత్రి సమయంలో తూకం వేయడం వల్ల ఎక్కువ బస్తాలు ట్రాక్టర్ లోడ్ లో పోయే అవకాశం ఉందని దీంతో రైతులు కష్టించి పండించిన పంట నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు సెంటర్ల వద్ద ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను మాత్రమే వాడేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉందని,ప్రభుత్వ లక్ష్యానికి చెడ్డ పేరు వచ్చే పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏఐటీయూసీ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా అబ్దుల్ కరీం, చంద్రశేఖర్ ఏకగ్రీవం..



**గోదావరిఖని, జనంసాక్షి :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి 3వ మహాసభ ఎన్ టి పి సి కృష్ణ ఫంక్షన్ హాల్ లో ముగింపు సభా మంగళవారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర సదానందం,కడారి సునీల్ హాజరై మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం కార్మిక క్షేత్రంలో అసంఘటిత కార్మికులు ఎలాంటి చట్టాలకు నోచుకోక కనీస వేతనాలు అమలు కాక దీన వ్యవస్థలో ఉంటున్నారని, గుమస్తాలు పెట్రోల్ బంకు, హోటల్లు, రెస్టారెంట్లు, దాబాలు,అడ్డా లేబర్ భవన నిర్మాణ కార్మికులు ప్లంబర్స్ హెల్పర్స్ ఎలక్ట్రిషన్ పేపర్ తయారీ కార్మికులు కొవ్వొత్తుల తయారీ కార్మికులు ఇటుక బట్టీల కార్మికులు ఉనుక లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులు దినసరి రోజు కూలి కార్మికుల కు అండగా ఏఐటీయూసీ ఉండాలని వారి హక్కుల సాధనకై పోరాటాలు నిర్వహించాలని నగర కమిటీ నాయకులకు సూచించారు. కార్మిక క్షేత్రంలో ఏఐటీయూసీ బలోపేతంకై నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉండాలని వారు కోరారు. ప్రతి సమస్యపై నిత్యం పోరాటాల కు రూపకల్పన చేసుకోవాలని నిర్మాణం విస్తరణ పటిష్టపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, శనిగరపు తిరుమల చంద్రశేఖర్, నాంసాని శంకర్ , షేక్ మసూద్, పులిపాక విజయలక్ష్మి, శేఖర్ , పాకలపాటి నాగమణి, కాసిపేట రాజేశ్వరి, జుల లక్ష్మి, బోగే వందన, పిట్టల అమూల్య,సకటం రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ రామగుండం నగర సమితి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.అధ్యక్షులుగా అబ్దుల్ కరీం,ఉపాధ్యక్షులుగా రెడపాక లక్ష్మన్,వైనాల రవి,ప్రధాన కార్యదర్శిగా శనిగరపు చంద్రశేఖర్,సహాయ కార్యదర్శులు గాఓదెల రమేష్, కలికోట సతీష్ కుమార్,కోశాధికారిగా ఐలక్కతో పాటు 17 మందితో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సదానందం, సునీల్ తెలియజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ఇంటింటి ప్రచారం



**ఎల్లారెడ్డిపేట, మే 05, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో విద్యార్థులు చేరాలని వెంకటాపూర్, కెసిఆర్ కాలనీ, గాజులపల్లెలో మం గళవారం అధ్యాపకులు కర పత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. విశాలమైన తరగతి గదులున్నాయని, ఆర్ఓ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారని, ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డుల ద్వారా సిసి పర్యవేక్షణలో ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనార్టీ స్కాలర్షిప్ సౌకర్యం కలదన్నారు. విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా జెఇఇ మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయని, హాజరుకై ముఖ గుర్తింపు ఎఫ్ఆర్ఎస్ ఉంటుందని ఎన్ఎస్ఎస్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందని, కళాశాలలో విద్యార్థులు చేరాలని, సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు పాల్గొన్నారు.

## సుందరగిరిలో వైభవంగా శ్రీవేంకటేశ్వరుడి రథోత్సవం

### వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులు..

### ఘనంగా ముగిసిన శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..




**చిగురుమామిడి మే05 (జనంసాక్షి):** మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా పేరు గడించిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన రథోత్సవం కార్యక్రమం మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, శేషం సుధీర్ చార్యులు,నవీన్ చార్యులు,సముద్రాల శ్రీనివాసచార్యులు స్వాములవారి ప్రతిమలను అందంగా అలంకరించి రథోత్సవంపై పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళతో పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య ఊరేగించారు. రథోత్సవం ముందు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.రథాన్ని పురవీధుల్లో ఊరేగిస్తున్న సమయంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల శుభం కలుగుతుందని భక్తుల ప్రగాఢనమ్మకంగా భావిస్తారు. భక్తులు రథాన్ని తాడు సాయంతో లాగుతూ ఏడు కొండలవాడా.. వెంకటరమణా గోవిందా.. గోవిందా అంటూ స్మరించారు.కొంతమంది భక్తులు నెత్తిపై గండ్ర దీపాలతో,చేతిలో కాగడాలు పట్టుకొని గంటలు తరబడి నిలబడి మొక్కులు చెల్లించుకున్నారు. వారం రోజులపాటు జరిగిన శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయ వంతం చేయడంలో కృషి చేసిన భక్తులకు, ప్రజాప్రతినిధులకు, ఆలయ కమిటీకి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి వారి వారి కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారిని ఉదయాన్నే దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కాషవేణి వీరస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు దాదాపు 2వేల మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్,ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు జీల సంపత్,పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,ఎలగందుల శారదా లక్ష్మణ్,శేషం నరసింహ చార్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ ఎం.డి.ఆర్.టి గాదె రవీందర్ రావు,ఎం.డి.ఆర్.టి బోగా నాగరాణి,వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంభీరావుపేట గ్రామ అభివృద్ధి పనుల విన్నపం

### సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్



**గంభీరావుపేట ఏప్రిల్ 05 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, గ్రామం అభివృద్ధి కొరకు వినతి పత్రము అందజేశారు, అందరూ భాగంగా గ్రామం పెద్దది కానీ అభివృద్ధిలో వెనుకబడి ఉంది. కావున తమరు మా గ్రామమునకు వచ్చిన సందర్భంగా ఈ అభివృద్ధి పనులకు మీ పూర్తి సహకారమును అందించగలరని తెలిపారు నాలుగు సంవత్సరముల నుండి నత్తనడకన సాగుతున్న గంభీరావుపేట వాగు బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయించగలరు.రోడ్డు వెడల్పు లైటింగ్ పెద్దమ్మ గుడి నుండి లింగన్నపేట వరకు నాలుగు వరుసల రోడ్డును సెంట్రల్ లైటింగ్‌తో సహా మంజూరు చేయించగలరు. అలాగే రోడ్డు విస్తరణ వల్ల నష్టపోయే వారికి తగిన సహాయం అందించగలరుస్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతున్నాము.కేజీ టు పీజీ వరకు చదివే బాలికల మరియు బాలుర కోసం మోడల్ హాస్టల్ బిల్డింగ్స్ మంజూరు చేయగలరని మనవి.మార్కెట్ సెంటర్ ఎస్సీ బీసీ మైనారిటీ కాలనీలలో డ్రైనేజీ నిర్మాణం.చారిత్రక ప్రాధాన్యత కలిగిన రామాలయ అభివృద్ధి.పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు మరియు యువకులకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించగలరు. మురికిగా మారుతున్న వెంకటాద్రి చెరువును మరియు విశాలంగా ఉన్న నవాబ్ చెరువును అభివృద్ధి పరిచి 'ట్యాంక్ బండ్'గా మార్చాలన వివిధ లింక్ రోడ్ల మంజూరు, కొత్త బస్ సర్వీసుల విస్తరణ మరియు బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టాలి.ఈ పనుల నిమిత్తం విన్నవించగా సానుకూలంగా స్పందించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఆది శ్రీనివాస్ మరియు ఇతర నాయకులకు మా గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు. తెలిపారు

## అరుణోదయ రామారావు ఆశయ సాధనకు  కృషి చేస్తాం..



**గోదావరిఖని, జనంసాక్షి :** అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో సామాజిక మార్పు కోసం రామారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బతుకుల రాజన్న తెలిపారు.రామారావు 7వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో అరుణోదయ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బతుకుల రాజన్న మాట్లాడుతూ రాళ్లను కరిగించే రాగం తీసి రాజ్యాన్ని కబళించే గానం చేసి బతకంతా పాటతో పయనం చేసిన వర్గ పోరాటాన్ని మదినిండా తలచి పచ్చని అడివమ్మ గాయాలను, నెత్తురు పోసిన యాగాలను గానం చేసిన రామారావు అన్నకు జోహార్లు తెలియజేశారు. ప్రజల కష్టాల నుండి పురుడు పోసుకున్న ప్రజా కళలు, శ్రమ దోపిడీ లేని సమాజం కోసం సాధనంగా ఉంటామని ఆయన అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కళాకారుల గొంతుకలను నొక్కుతూ నిర్బంధిస్తుందని, ఆయన తెలిపారు. కళ కళకోసం కాదు ప్రజల కోసం అని మహత్తర లక్ష్యం కోసం రామారావు తమ జీవితాన్ని ప్రజా జీవితంగా మలుచుకున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్, ఐ.రాజేశం, జీ.మల్లేశం, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి జనగామ బానేష్, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఎం. కొమరయ్య,రాఘవాచారి, సంతోష్, అఫ్జల్, గంధం శ్రీనివాస్, వెంకటేష్,పోగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌టిపిసి రామగుండంలో జెమ్-2026 ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి:**
గోదావరిఖని సమీపంలోని ఎన్‌టిపిసి రామగుండంలో గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్-2026) కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం యువతుల సాధికారత, విద్య, భవిష్యత్ అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించారు.ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులు పాల్గొని దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు. జెమ్-2025 కార్యక్రమంపై రూపొందించిన వీడియో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్‌టిపిసి అధికారులు యువత అభివృద్ధికి తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.బాలభవన్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, పూర్వ విద్యార్థుల కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. 2019 బ్యాచ్ విద్యార్థులను సన్మానించారు. ఆ బ్యాచ్‌కు చెందిన అభిజ్ఞా తన అనుభవాలను పంచుకుంటూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేసింది.చివరగా కొత్త బ్యాచ్‌కు కిట్లు పంపిణీ చేసి, సమూహ ఫోటోలతో కార్యక్రమం ముగించారు.



## బాపూజీ నగర్‌లో ప్రమాదం

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అండ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని బాపూజీ నగర్‌లో జరిగిన సిలిండర్ పేలుడు ఘటనపై స్పందించిన స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ఘటనాస్థలానికి చేరుకున్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. తక్షణ ఆర్థిక సహాయం అందజేసి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం



**ముస్తాబాద్ మే 5 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి బిజెపి సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ.ప్రధానమంత్రి  నరేంద్ర మోడీ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో  నిర్వహించనున్న భారీ బహిరంగ అధిక సంఖ్యలో మండలం నుండి తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్  జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు , మల్లారపు సంతోష్ రెడ్డి  జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్  కరెడ్ల మల్లారెడ్డి ,సర్పంచ్ లు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , మెంగని శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ లు కోలా కృష్ణా,దగ్గు నవీన్, కొదాడి రాజు, మార్కంటి వినోద్  మండల ప్రధాన కార్యదర్శిలు గోపి మహేశ్వరి లు , మండల ఉపాధ్యక్షులు తిరుపతి, మహేష్, ప్రశాంత్, మల్లేశం, మీసా స్వామి, మహేందర్ , రమేశ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సత్యం రెడ్డి, బట్టు దీప,శక్తి కేంద్ర ఇంచార్జి లు బూత్ అధ్యక్షులు బీజేపీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## వీణవంక లో కొలువుదీరిన పిఏసిఎస్ పాలకవర్గం



**వీణవంక మే 05 (జనంసాక్షి):** వీణవంక రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం మంగళవారం కొలువు దీరింది. సొసైటీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం గత సంవత్సరం ఫిబ్రవరి 14న ముగియగా, సొసైటీ అధికారులతో సహకార సంఘాలు కొనసాగాయి. పదవీ విరమణ అనంతరం సొసైటీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు పదవీకాలం పొడగించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించగా వారికి పదవీ బాధ్యతలు అప్పగించాలంటూ నేడు తీర్పు నివ్వగా సహకార సంఘాల రాష్ట్ర రిజిస్ట్రార్, హైకోర్టు ఆదేశాల మేరకు వారు మరలా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీణవంక లో సొసైటీ చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి కి,పాలకవర్గానికి సీఈఓ చందుపట్ల ప్రకాశ్ రెడ్డి నియామకపత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు కు,పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్ బాబు,స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ బాబుకు చైర్మన్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం

### అనుమానితులపై ప్రత్యేక నిఘా..



**గోదావరిఖని, జనంసాక్షి:**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించామని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.ఆయన పర్యవేక్షణలో గోదావరిఖని1, 2 టౌన్,రామగుండం సర్కిల్,మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు,ఏటీఎం కేంద్రాల్లో పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో గోదావరిఖని1 టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలొద్దీన్,2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు,మంథని సీఐ రాజు,రామగుండం సీఐ కృష్ణకుమార్‌లు, మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించారు.నేర నియంత్రణలో భాగంగా బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాల్లో అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని,హై రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను కూడా పరిశీలించారు.ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను సులభంగా గుర్తించవచ్చని, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడానికి వీటి ఉపయోగం ఎంతో ఉంటుందని పోలీస్ అధికారులు బ్యాంకు నిర్వాహకులకు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బ్యాంకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు వంటి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయాలని,స్ట్రాంగ్ రూమ్ భద్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అలాగే బ్యాంకులకు వచ్చే కస్టమర్లలో ఎవరైనా అనుమానాస్పదంగా ఎక్కువసేపు ఉన్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.బ్యాంకు నుండి నగదు ఉపసంహరించుకుని వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

### భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల కార్యవర్గ సమావేశం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 5(జనం సాక్షి )**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల కార్యవర్గము భూత్ అధ్యక్షులు పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈసమావేశంఅనంతరంమండల అధ్యక్షుడు భూమళ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ10 తేదీన సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో ప్రధానమంత్రి మోడీ పాల్గొనబోయే సభను విజయవంతం చేయాలని కోరారు.12వ తేదీన కరీంనగర్ లో హనుమాన్ జయంతి పురస్కరించుకొని హిందూ ఏక్తాయాత్ర ను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతలపల్లి తిరుపతిరెడ్డి, కునబోయిన బాలరాజ్, పండగ లక్ష్మణ్, దూది సుధీర్, ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్  కార్యదర్శి ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కోశాధికారి పిల్లి గోపాల్, కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, పలుమారి రవి, జనగం రాజు ,నాయకులు కోలనూరు ముత్తక్క, కె.రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

